@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | ఆదివారం, 29 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04




## టార్గెట్ హ్యాట్రిక్

### ప్రచారంలో జోరు పెంచిన గులాబీ కేసీఆర్

#### సుడిగాలి పర్యటనలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు, కేటీఆర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్28:**

**ఓ వైపు చేరికలు** మరోవైపు ప్రచారంలో జోష్ పెంచింది బీఆర్ఎస్ పార్టీ. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు కారును టాప్‌గేర్‌లో తీసుకెళ్తున్నారు. మిగతా పార్టీలకు అందనంతా వేగంగా ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పదునైనా మాటలతో ప్రత్యర్థులను డిఫెన్స్‌లో పడేస్తున్నారు. ఇక హ్యాట్రిక్ కొట్టడమే తర్వాయి అంటున్నారు బీఆర్ఎస్ నేతలు. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తోంది. ఓవైపు గులాబీ దళపతి కేసీఆర్..రోజు 2 లేదా 3 సభల్లో పాల్గొంటూ ప్రత్యర్థుల గుండెల్లో రైలు పరుగెట్టేలా చేస్తున్నారు. మరోవైపు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ వైపు ప్రచారం నిర్వహిస్తునే.. ప్రెస్‌మీట్‌లో పార్టీ విధానాలు, ప్రత్యర్థులపై విమర్శలు చేస్తున్నారు. అటు హరీష్‌రావు కూడా రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేస్తూ..కార్యకర్తలను సమన్వయ పరుస్తూ.. గెలుపుకోసం అన్ని విధాల శ్రమిస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లో ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీలపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణది మిగతా 2లో..

## ప్రగతి సిరుల పాలకుర్తి


### ఎర్రబెల్లి హయాంలోనే అభివృద్ధి పరుగులు

**నేటి ఫోకస్ న్యూస్, పాలకుర్తి-అక్టోబర్28:**

**ప్రకృతి రమణీయతతో** సిరులు కురిపించే పాడిపంటలకు నెలవు పాలకుర్తి. ఘనమైన త్రిలింగ, తెలంగాణ సారస్వత, చారిత్రక వారసత్వానికి ప్రతీక. సీఎం కేసీఆర్ ప్రగతి పాలనలో జనం మెచ్చిన నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు సారథ్యంలో ప్రగతికి కేరాఫ్‌గా పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతున్నది. 1994లో అప్పటి వర్ధన్నపేట నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఎర్రబెల్లి దయాకర్ రావు 2009లో పాలకుర్తిలో పాగావేశారు. వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. సంక్షేమంతో పాటు ప్రగతి ఫలాలనూ ప్రజలకు చేరువ చేస్తూ.. నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ కంచుకోటగా మలిచారు.

సీఎం కేసీఆర్ ఆశీస్సులతో పాలకుర్తి? బమ్మెర? వల్మిడి కారిడార్‌గా అభివృద్ధి చేస్తున్నారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లకు రూ.163 కోట్లు మంజూరు చేశారు. రాష్ట్ర ఆవిర్భావానికి ముందు 33వేల 29ఎకరాలు మాత్రమే సాగు నీటి సౌకర్యం ఉండగా, నేడు 77వేల 67 ఎకరాలకు పెంచారు. మిషన్ కాకతీయ ద్వారా మిగతా 2లో..





## 55 ఏళ్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ చేసిందేంటి?

- ఏపీలో కుప్పకూలింది.. ఇక మిగిలింది తెలంగాణలోనే..
- మీట్ ది ప్రెస్‌లో మంత్రి కేటీఆర్..

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్28:**

**ఏపీలో కాంగ్రెస్** కుప్పకూలిందని, తెలంగాణలోనైనా 4 సీట్లు వస్తాయని ఆ పార్టీ ఆరాటమని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ప్రజలు 55 ఏండ్లపాటు అవకాశం ఇచ్చారని చెప్పారు. కేంద్రంలో బీజేపీకి ప్రజలు పదేండ్లు అవ కాశం ఇచ్చారని చెప్పారు. ఇరుపార్టీలకు ఏండ్ల తరబడి అవకాశం ఇచ్చినా అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధి ఆధారంగా తాము ఓట్లు అడుగుతున్నామని చెప్పారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానమిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కర్ణాటకను మోడల్‌గా చూపిస్తున్నారని, అక్కడ 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం మిగతా 2లో..




## ఉల్లిగడ్డ ధరలు పైపైకి..

- ఢిల్లీలో కిలో ఉల్లిగడ్డ ధర రూ.80కి చేరిక

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/న్యూఢిల్లీ-అక్టోబర్28:**

**ఇప్పటికే నిత్యావసరాల** ధరలు ఆకాశాన్నంటడంతో సాధారణ, మధ్యతరగతి ప్రజలు చుక్కలు చూస్తున్నారు. వాటికి ఉల్లిగడ్డ కూడా తోడవడంతో వంటింట్లో పొయ్యి వెలిగించాలంటే ఆలోచిస్తున్నారు. మొన్నటిదాగా కిలో రూ.20-30 పలికిన కిలో ఉల్లిగడ్డ ధర ఢిల్లీలో ఇప్పుడు ఏకంగా రూ.80కి పలుకుతున్నది. ఈ రోజు ఐదు మిగతా 2లో..





### బీఆర్ఎస్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- రేవంత్ మాటలను ప్రజలు గమనించాలి
- మంత్రి హరీశ్‌రావు

**నేటి ఫోకస్ న్యూస్, ఆదిలాబాద్-అక్టోబర్28:**

55 ఏళ్లు పాలించి తెలంగాణకు ఏమి చేయలేని కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్‌ను విమర్శించే స్థాయి లేదని, నాడు కరెంటు ఉంటే వార్త... నేడు తెలంగాణ లో కరెంటు పోతే వార్త అని మంత్రి హరీష్ రావు అన్నారు. ఉట్నూర్‌లో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మిగతా 2లో..

### బీఆర్ఎస్, కాంగ్రెస్ బీసీలను మోసం

#### ఓబీసీని పీఎం చేసిన ఘనత బీజేపీది

#### ఎంపీ లక్ష్మణ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్28:**

**రాష్ట్రంలో ఎన్నికల** వేడి ఊపందుకుంది. అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీజేపీ.. అధికారమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్?పై విమర్శలను ఆయుధాలుగా చేసి ఎన్నికల ప్రచారాలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా ఎంపీ లక్ష్మణ్? బీఆర్ఎస్, కాంగ్రెస్?పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీను గెలిపిస్తే బీసీ అభ్యర్థి మొదటి సీఎం అవుతారని స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుకు ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. మిగతా 2లో..





### తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పట్ల కృతజ్ఞత చూపాలి

- ఐదు గ్యారెంటీ లను కాంగ్రెస్ అమలు చేస్తోంది
- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- తాండూర్ నుంచి రెండో విడత కాంగ్రెస్ విజయభేరి బస్సు యాత్ర

2

నిత్య నూతనంగా వెలువడుతూ..

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న, నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.

9848488596

FOCUS TV TELUGU

# టార్గెట్ హ్యాట్రిక్

(మొదటి పేజీ తరువాయి..)

సమ్మిళిత, సమగ్ర, సమీకృత మోడల్ అన్న ఆయన 9 ఏళ్లలో కరవు లేదు, కర్ఫ్యూ లేదన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నమంత్రి కేటీఆర్.. ఐటీలో హైదరాబాద్, బెంగళూరును మించిపోయిందన్నారు. తెలంగాణకు బీజేపీ చేసింది గుండుసున్నా అని విమర్శించారు. అటు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం చేసేందుకు యత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఇక అటు మంత్రి హరీష్‌రావు సుడిగాలి పర్యటన చేశారు. ఆదిలాబాద్, ఉట్నూరు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన బహిరంగసభలో పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని.. ఆ పార్టీలు తెలంగాణకు ఏమీ చేయలేదన్నారు. ఈ ఎన్నికల్లో %దీఙీ% డకౌట్.. కాంగ్రెస్ రనౌట్.. బీఆర్ఎస్ సెంచరీ కొడుతుందన్నారు హరీష్‌రావు. ఇక వరంగల్‌ఉమ్మడి జిల్లాలో మెజారిటీ స్థానాల్లో గెలుపు పై ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్ పార్టీ. ట్రబుల్ షూటర్‌గా రంగంలోకి దిగారు మంత్రి హరీష్ రావు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగసభలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాజయ్య, కడియం శ్రీహరి మధ్య సయోధ్య కోసం ప్రయత్నించారు. నేతల మధ్య విభేదాలు, క్యాడర్‌లో అలకల్ని చక్కదిద్దారు మంత్రి హరీష్‌రావు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్లు అమ్ముకుంటున్నారని, గాంధీభవన్‌లో ధర్నాలే అందుకు నిదర్శమన్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాను స్పెషల్‌గానే చూడాల్సి ఉంటుంది. ఆ మాటకొస్తే తెలంగాణ ఉద్యమం నుంచీ ఖమ్మం జిల్లాలో పొలిటికల్ వేవ్ చాలా డిఫరెంట్‌గా కనిపిస్తూ వస్తోంది. అందుకే, 2014 తరువాత జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి విభిన్నమైన తీర్పునిచ్చింది ఖమ్మం ఖిల్లా. దాదాపు పదేళ్లుగా అధికార పార్టీకి ఖమ్మం రాజకీయాలు కొరకరాని కొయ్యగానే ఉంది. దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ పట్టుబిగించాల్సిన జిల్లా ఖమ్మమే. ఇక్కడ అన్ని సీట్లూ కాకపోయినా.. మెజారిటీ స్థానాలు గెలిస్తే చాలు పొలిటికల్ టర్న్ వచ్చినట్టే లెక్క.ఇప్పుడా పొలిటికల్ టర్న్‌కు టైం వచ్చిందని భావిస్తోంది బీఆర్ఎస్. పైగా ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌కు గట్టి లీడర్లే ఉన్నారు. మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావుతో పాటు ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు మరో ముఖ్యనేత జలగం వెంకట్రావు కూడా పార్టీ వెంట ఉన్నారు. అందుకే, ఖమ్మం జిల్లాపై ఈసారి పట్టుబిగించాలని చూస్తోంది బీఆర్ఎస్. జిల్లాకు అండగా ఉంటారనుకున్న తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నా సరే.. ముందుగా అనుకున్న వ్యూహంతోనే వెళ్తోంది బీఆర్ఎస్. ఈసారి ఖమ్మం జిల్లా నుంచి మెజారిటీ సీట్లు గెలవడమే అధికార పార్టీ ముందున్న లక్ష్యం. కానీ, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఖమ్మం జిల్లాను క్లీన్‌స్వీప్ చేస్తామంటూ ఛాలెంజ్ చేసింది. ఈ ఛాలెంజ్‌ను సీరియస్‌గా తీసుకుంది బీఆర్ఎస్. ఏకంగా సీఎం కేసీఆరే రంగంలోకి దిగారు. ఏ నేతలను చూసుకుని తమ బలం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందో.. వారిపైనే విరుచుకుపడ్డారు సీఎం కేసీఆర్. ఇక్కడ కేసీఆర్ లక్ష్యం ఒక్కటే. పొలిటికల్‌గా ఖమ్మం జిల్లాలో బలపడాలి. ఇదే టార్గెట్. ఇందుకోసం తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి నేతలను పార్టీలోకి తీసుకున్నారు. కానీ, అంతర్గత కుమ్ములాటలు, ఆధిపత్యం కారణంగా ఖమ్మం జిల్లాలో అనుకున్న రిజల్ట్ తీసుకురాలేకపోయారన్నది కేసీఆర్ చేస్తున్న డైరెక్ట్ అటాక్. అసెంబ్లీ ఎన్నికల్లో తుమ్మల ఓడిపోయినా సరే.. పిలిచి మంత్రిని చేశానన్నారు. ఎమ్మెల్యే చేసి ఐదేళ్లు ఖమ్మం జిల్లా మీద ఏకఛత్రాధిపత్యం ఇస్తే, ఒక్క సీటు రాకుండా చేశారని తుమ్మలపై కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఎంతైనా ఇది రాజకీయం కదా. మాటకు మాట సమాధానం చెప్పాల్సిందే. అందులో భాగంగానే సీఎం కేసీఆర్ కామెంట్లకు కౌంటర్ ఇచ్చారు తుమ్మల నాగేశ్వరరావు. ఒకప్పుడు కేసీఆర్‌కు పదవులు ఇప్పించిందే తాను అంటూ డైలాగ్ వార్ పేల్చారు తుమ్మల. 1995లో కేసీఆర్‌ను రవాణా శాఖ మంత్రిగా సిఫార్సు చేసిందే తానంటూ మాట్లాడారు. 2014లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం సీటు మాత్రమే బీఆర్ఎస్ గెలిచిందని, ఆ సమయంలో బీఆర్ఎస్ నేతలే స్వయంగా తన దగ్గరకు వచ్చి, బతిమిలాడి పార్టీలోకి ఆహ్వానించారని చెప్పారు. 2016 పాలేరు ఉప ఎన్నికలో పోటీకి ఎవరూ ముందుకు రాకపోతే.. పార్టీ కోసం తాను పోటీ చేయాల్సి వచ్చిందని చెప్పుకున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం కష్టపడిందే తాను అంటూ కామెంట్ చేశారు. పదవుల కోసం పార్టీ మారిన పువ్వాడ అజయ్‌కుమార్‌కు ప్రభుత్వ భూములు ఇచ్చి, పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డికి కాంట్రాక్టులు కట్టబెట్టారంటూ ఆరోపణలు చేశారు. తుమ్మల కామెంట్లకు బీఆర్ఎస్ నుంచి గట్టి కౌంటర్లే పడ్డాయి. తుమ్మలను ఓడించడానికి కేటీఆర్ అంతటి వ్యక్తి రావాల్సిన అవసరం లేదన్నారు మంత్రి పువ్వాడ. తుమ్మల ఓడిపోయిందే తన చేతిలో అనేది గుర్తుపెట్టుకోవాలన్నారు. 40ఏళ్ల రాజకీయాల్లో వెన్నుపోటు పొడిచిన ఘనతే తప్ప తుమ్మల సాధించిందేం లేదంటూ విరుచుకుపడ్డారు మంత్రి పువ్వాడ అజయ్. అటు నామా నాగేశ్వరరావు కూడా గట్టి కౌంటరే ఇచ్చారు. తన కష్టంతో ఎంపీగా విజయం సాధించితే.. ఆ గెలుపును తన అకౌంట్లో వేసుకోవాలని తుమ్మల చూస్తున్నారన్నారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై సీఎం కేసీఆర్ చేసిన కామెంట్లు నిజమేనన్నారు నామా నాగేశ్వరరావు. అటు పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి సైతం తమ్మలకు కౌంటర్ ఇచ్చారు. తాను ఒక్క రూపాయి కాంట్రాక్టు తీసుకున్నానని నిరూపించినా.. పాలేరు పోటీ నుంచి తప్పుకుంటానంటూ సవాల్ చేశారు. దీనిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమేనన్నారు కందాల. ఇక పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీ గేటు తాకనివ్వనంటూ ఛాలెంజ్ చేశారు. పాలేరులో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ఓ కామెంట్ చేశారు. నాలుగు పైరవీలు, కాంట్రాక్టులతో సంపాదించిన డబ్బుతో ప్రజలనే కొనడానికి వస్తున్నారంటూ మాట్లాడారు. నిజానికి ఇక్కడ ఎవరి పేరు ప్రస్తావించనప్పటికీ.. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. పేరు చెప్పలేదు గానీ తననే టార్గెట్ చేశారంటూ సీఎం కేసీఆర్‌పై మాటల యుద్ధానికి దిగారు. దేవుడి ముందు ప్రమాణం అంటూ సీఎం కేసీఆర్‌కు మరో ఛాలెంజ్ విసిరారు. మొత్తానికి ఖమ్మంలో మాటల మంటలు కార్చిచ్చులా రగులుతోంది. సీఎం కేసీఆర్ అడుగుపెట్టిన ఏ ప్రాంతంలోనూ ఇంతటి పొలిటికల్ ఫైర్ చెలరేగలేదు. ఖమ్మంలో ప్రతిపక్షాలను ఎప్పుడైతే టార్గెట్ చేశారో.. అట్నుంచి కూడా అంతే రియాక్షన్ వచ్చింది. అయితే, కేసీఆర్ స్ట్రాటజీ వెరీ క్లియర్. తుమ్మల, పొంగులేటి కాంగ్రెస్ పార్టీకి బలం కాదు బలహీనత అవుతుందని ఎస్టాబ్లిష్ చేయడంలో సక్సెస్ అయ్యారు. తుమ్మలకు జిల్లా వ్యవహారాలన్నీ అప్పగించినా.. ఒక్క సీటు కూడా గెలిపించలేకపోయారనే విషయాన్ని గట్టిగా, ఘాటుగా చెప్పారు సీఎం కేసీఆర్. ఇక పొంగులేటి వ్యవహారం, ఎన్నికల జిమ్మిక్కులన్నీ డబ్బుల చుట్టేనే తిరుగుతుందని చెప్పుకొచ్చారు. మొత్తం మీద ఖమ్మం జిల్లాలో మెజారిటీ స్థానాలు గెలవడమే లక్ష్యం. అందుకే, పెద్దగా అసమ్మతి లేకుండా దాదాపుగా సిట్టింగులకే సీట్లు ఇచ్చారు. మరి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ స్ట్రాటజీ ఎంత వరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

## ప్రగతి సిరుల పాలకుర్తి

(మొదటి పేజీ తరువాయి..)

331 చెరువులను అభివృద్ధి చేశారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ పరిధిలో 79.59 కిలోమీటర్ల మేర కాల్వల నిర్మాణం చేపట్టారు. యశ్వంతాపూర్, దేవరుప్పుల, పాలేరు, ఆకేరు వాగులపై 27 చెక్ డ్యాంలను నిర్మించారు. దీంతో భూగర్భజలాలు పెరిగాయి. రైతుబీమా పథకంలో 1,027 కుటుంబాలకు సాయం అందించారు. ఆరు మండలాల్లో రైతు వేదికలను నిర్మించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద 9,162 మంది లబ్ధిదారులకు రూ.87.1 కోట్లు అందజేశారు. మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలోని 442 ఆవాసాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. 104 ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించారు. 4,561 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి పేదలకు అందజేశారు. 56 నూతన గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించారు. 10 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇస్తున్నారు. వేలాది మందికి కేసీఆర్ కిట్లు అందజేశారు. ఆరు మండలాల్లోని 177 గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. తొర్రూరు, దేవరుప్పుల, కొడకండ్ల శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. సెంట్రల్ లైటింగ్, డివైడర్ల విస్తరణ, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, మార్కెట్లు, పార్కులు ఏర్పాటు చేశారు. 352.41 కి.మీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేశారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మెటల్‌రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. 181 కి.మీ డబుల్ రోడ్లు, రూ.143 కోట్ల 24 లక్షలతో బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. తండాలకు రూ.8 కోట్ల 65 లక్షల వ్యయంతో బీటీ రోడ్లు నిర్మించారు.

## 55 ఏళ్లపాటు కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే ఏం చేసింది

(మొదటి పేజీ తరువాయి..)

లేదన్నారు. కన్నడ రైతులు ఇక్కడికి వచ్చి ఆందోళన చేస్తున్నారని చెప్పారు. కర్ణాటకకు వెళ్లి రైతుల పరిస్థితిపై ఆ రా తీద్దాం సిద్ధమా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. గత ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లలో డిపాజిట్లు కోల్పోయిందని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కూడా 110 స్థానాల్లో ఆ పార్టీకి డిపాజిట్లు రావని స్పష్టం చేశారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు డిమాండ్ ఎప్పటినుంచో ఉందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. తాము ప్రజలను నమ్ముకున్నామని.. పోల్ మేనేజ్‌మెంట్లను కాదన్నారు. ప్రజా రవాణాకు ప్రాధాన్యమిస్తున్నారు. హైదరాబాద్ మెట్రోను పూర్తి చేసిందే తామని చెప్పారు. మైనార్టీల సంక్షేమానికి అధిక కేటాయింపులు చేశామన్నారు. మైనార్టీల కోసం ఏటా రూ.వెయ్యి కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. భవిష్యత్ తరాన్ని పటిష్టం చేయాలనేది బీఆర్ఎస్ తాపత్రయమని చెప్పారు. కేంద్రానికి రూపాయి కడితే 46 పైసలు చెల్లిస్తున్నారని విమర్శించారు. మిగతా నిధులు వివిధ రాష్ట్రాల్లో రోడ్లకు వెచ్చిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇచ్చింది గుండు సున్నా అని, తీసుకున్నది ఎక్కువని చెప్పారు. తాము ప్రజలకు ప్రగతి నివేదికలు సమర్పిస్తున్నామని చెప్పారు.

## ఉల్లిగడ్డ ధరలు పైపైకి..

(మొదటి పేజీ తరువాయి..)

కిలోలకు రూ.350కి చేరిందని ఘాజీపూర్ కూరగాయల మార్కెట్‌లోని ఓ ఉల్లిగడ్డ వ్యాపారి చెప్పారు. నిన్న అది రూ.300లు ఉందని చెప్పారు. అంతముందు రోజు రూ.200గా ఉండేదని తెలిపారు. వారం రోజులుగా ఉల్లిగడ్డ ధరలు పెరుగుతూ వస్తున్నాయని చెప్పారు. ఉత్పత్తి తక్కువగా ఉండటమే దీనికి కారణమన్నారు. రానున్న రోజుల్లో ఉల్లిగడ్డల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మరో వ్యాపారి చెప్పారు. నవరాత్రి ముందు రూ.50గా ఉన్న కిలో ఉల్లిగడ్డ ధర ఇప్పుడు రూ.70 చేరిందన్నారు. తమకే రూ.70కి పడుతుండటంతో వినియోగదారులకు రూ.80కి అమ్ముతున్నామని చెప్పారు. గతంలో కిలోకు రూ.30 నుంచి 40 మధ్య ఉందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే కిలో రూ.100కు చేరుతుందని తెలిపారు. ఉల్లిగడ్డతోపాటు టమాట ధరలు కూడా పెరుగుతున్నాయని ఆయన అన్నారు. గతంలో కిలోకు రూ.20గా ఉన్న టమాట.. ప్రస్తుతం రూ.40 నుంచి 45 పలుకుతుందని చెప్పారు. ఇలాగే పెరుగుతూపోతే రూ.70 వరకు చేరే అవకాశం ఉందని తెలిపారు.

## బీఆర్ఎస్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్‌కు లేదు

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో కేవలం 3 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారన్నారు. 3గంటల కరెంటు చాలని రేవంత్ రెడ్డి పేర్కొనడం దుర్మార్గమన్నారు. 24 గంటల కరెంటు కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. బీజేపీ వాళ్ళు కరెంటుకు మీటర్లు పెట్టాలని, బిల్లులు వసూలు చేయాలని అంటున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ మాత్రం ఒప్పు కోవడం లేదని.. అందుకే రాష్ట్రంపై కేంద్రం అక్కసు పెంచుకుందన్నారు. బీఆర్ఎస్ పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టిందన్నారు. రైతు బంధు సృష్టికర్త కేసీఆర్ అని.. అలాంటి రైతులను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. ఖానాపూర్‌లో జాన్సన్‌ను గెలిపించాలని హరీష్ రావు కోరారు. జాన్సన్ తమ కుటుంబ సభ్యుడని.. అభివృద్ధి పూచీ తమదని అన్నారు. పోడు పట్టాలు రాని రైతులకు కూడా రైతు బంధు ఇస్తామన్నారు. బీజేపీ వాళ్ళు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని హరీష్ రావు ప్రశ్నించారు.

## కేసీఆర్ వ్యాఖ్యల్లో తప్పేముంది?

### - మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆగ్రహం

నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-అక్టోబర్28:

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పర్యటన తర్వాత ఖమ్మం జిల్లా రాజకీయాలు భగ్గుమన్నాయి. తుమ్మల నాగేశ్వరరావుపై సీఎం కేసీఆర్ వ్యాఖ్యల అనంతరం.. తుమ్మల కేసీఆర్ ను ఉద్దేశిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు తానే మంత్రి పదవి ఇప్పించినట్టు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరరావు చేసిన వ్యాఖ్యలపై భగ్గుమన్నారు ఖమ్మం బీఆర్ఎస్ నేతలు.. తుమ్మలపై కేసీఆర్ వ్యాఖ్యల్లో తప్పేముంది..? అంటూ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. తుమ్మల కంటే ఊసరవెల్లి నయం అని.. మూడు ఎన్నికల్లో మూడు గుర్తులపై పోటీ చేశారంటూ మండిపడ్డారు. ప్రతి సారి తుమ్మల ఓడిపోయారని.. వందల ఎకరాలు తుమ్మల కబ్జా చేశారం టూ ఆరోపించారు. కేసీఆర్‌ను విమర్శించే స్థాయి తుమ్మలకు లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణ వాదులను జైల్లో పెట్టించిన చరిత్ర తుమ్మలకు ఉందంటూ మంత్రి పువ్వాడ పేర్కొన్నారు. సొంతంగా పార్టీని స్థాపించి .. తుమ్మల లాంటి వ్యక్తుల ను మంత్రి చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు. కేసీఆర్‌కు తాను మంత్రి పదవి ఇప్పించినట్టు తుమ్మల చెప్పుకోవడం పెద్ద జోక్ అని అన్నారు. తనపై తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలకు తీవ్రంగా ఖండించారు పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డి. బీఆర్ఎస్ ప్రభుత్వం తనకు ఒక్క కాంట్రాక్ట్ ఇచ్చినట్టు రుజులు చేసినా ఎన్నికల బరి నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు.



## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పట్ల కృతజ్ఞత చూపాలి

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్28:

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్? పట్ల కృతజ్ఞత చూపాలని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్? అన్నారు. కాంగ్రెస్? పార్టీ ఏదైనా హామీ ఇచ్చిందంటే.. తప్పక నెరవేరుస్తుందని చెప్పారు. వికారాబాద్? జిల్లాలోని తాండూర్ నుంచి రెండో విడత కాంగ్రెస్? విజయభేరి బస్సు యాత్రను హస్తం పార్టీ ప్రారంభించింది. కాంగ్రెస్? పార్టీ ఏదైనా హామీ ఇచ్చిందంటే.. తప్పక నెర వేరుస్తుందని చెప్పారు. వికారాబాద్? జిల్లాలోని తాండూర్ నుంచి రెండో విడత కాంగ్రెస్? విజయభేరి బస్సు యాత్ర ను హస్తం పార్టీ ప్రారంభించింది. ఈ విజయభేరి యాత్రలో ముఖ్య అతిథిగా డీకే శివకుమార్? పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్?పై విమర్శలు చేశారు. కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఐదు గ్యారెంటీ లను కాంగ్రెస్? అమలు చేస్తోందని డీకే శివకుమార్? అన్నారు. కేసీఆర్? ఈ పదేళ్లలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అయినా నేరవేరిందా అంటూ ప్రశ్నించారు. కర్ణాటకలో ఆ హామీలను కాంగ్రెస్? అప్పుడే అమలు చేసిందని.. అనుమానం ఉంటే కేసీఆర్? అక్కడకు వచ్చి చూసుకోవాలని సూచించారు. కాంగ్రెస్? ప్రభుత్వం మాత్రమే పేదల గురించి ఆలోచిస్తుందని తెలిపారు. డిసెంబరు 9న రాష్ట్రంలో కాంగ్రెస్? ప్రభుత్వం ఏర్పడుతుందని.. డిసెంబరు 10 నుంచే కాంగ్రెస్? 6 గ్యారెంటీలను అమలు చేస్తోందని స్పష్టంగా చెప్పారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు చొప్పున ఇస్తామని డీకే శివకుమార్? తెలిపారు. వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కింద ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంటిస్థలం లేని పేదలకు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని.. అలాగే విద్యార్థులకు యువ వికాసం కింద రూ.5 లక్షలు ఇస్తామని స్పష్టం చేశారు. డిసెంబరు 3 తర్వాత కేసీఆర్? కుటుంబం తన ఫామ్? హౌస్?లో విశ్రాంతి తీసుకోక తప్పదని అన్నారు."కర్ణాటక ప్రకటించిన హామీలు అన్ని అమలు చేస్తున్నాం. పదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్?.. ప్రకటించిన హామీలను నేరవేర్చారా అని తెలంగాణ ఓటర్లను ప్రశ్నించాను. కేసీఆర్?, కేటీఆర్?లను అడుగుతున్నాను. ఒక బస్సును ఏర్పాటు చేస్తాను.. మీ మంత్రులతో కలసి కర్ణాటకు రండి. ఇక్కడి నుంచి 10 కిలోమీటర్లే వెళ్దాం. మేం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం. మీరిచ్చిన హామీలు అమలు చేయట్లేదని చెబుతున్నారు. తెలంగాణ వాసుల బంధువులు.. కర్ణాటకలో ఉన్నారు వారిని అడగండి." కర్ణాటకలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్? ఇస్తున్నామని వివరించారు. అలాగే గృహలక్ష్మి పథకం ద్వారా 1.10 కోట్ల మంది మహిళలకు నెలకు రూ.2 వేలు అందిస్తున్నామన్నారు. అక్కడ హామీ ఇచ్చిన ప్రకారం పేదలకు 10 కిలోల సన్న బియ్యం ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. కర్ణాటకలో మహిళలు అందరూ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని చెప్పారు. అదే విధంగా తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రేవంత్? రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ యాత్ర తాండూర్?, పరిగి, చేవెళ్లలో కొనసాగనుంది. కాంగ్రెస్? గెలుస్తుందని కేసీఆర్?కు ముందే తెలిసే.. విశ్రాంతి తీసుకుంటున్నారని పీసీసీ అధ్యక్షుడు రేవంత్? రెడ్డి అన్నారు. కేసీఆర్? తన ఓటమిని అచ్చంపేటలో ముందే ఒప్పుకున్నారన్నారు. ఐదేళ్ల పాలనలో రుణమాఫీ పూర్తి చేయని ఈ ప్రభుత్వం.. అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో 24 గంటల కరెంటు సరఫరా అనే అబద్ధం.. సాగుకు ఎక్కడా 8 నుంచి 10 గంటలకు మించి కరెంటు ఇవ్వట్లేదని చాలెంజ్? విసిరారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ బీసీలను మోసం

(మొదటి పేజీ తరువాయి..)

అలాగే రాష్ట్రంలో కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ఆ పార్టీ అధినాయకత్వం ప్రకటించడంతో నేతలు, కార్యకర్తలు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సంబురాల్లో ఎంపీ లక్ష్మణ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, తదితర ఓబీసీ మోర్చా నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్? మాట్లాడారు. అవినీతి రహిత పాలన కోసం బీజేపీకి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను దగా చేసిందని మండిపడ్డారు. ఎస్సీని సీఎం చేస్తామని చెప్పి బీఆర్ఎస్ పార్టీ మోసం చేసిందన్న లక్ష్మణ్.. ఆ రెండు పార్టీలు కూడా బీసీలను మోసం చేశాయన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబంలోని వ్యక్తే సీఎం అవుతారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్.. కుటుంబ పార్టీగా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో.. ఇతర వర్గానికి చెందిన వ్యక్తి సీఎం కాబోరనేది వాస్తవమని వ్యాఖ్యానించారు. పార్టీ అధ్యక్ష పదవిలోనూ కల్వకుంట్ల కుటుంబ సభ్యులే ఉంటారని.. ఇతర రాష్ట్రాల బీఆర్ఎస్ ఇన్‌ఛార్జులు వారి కుటుంబ సభ్యులే ఉంటారని చెప్పారు. ఇతర వర్గం, ఇతర కుటుంబసభ్యులకు అవకాశం ఇవ్వరని ఫైర్ అయ్యారు. 'రాష్ట్రంలో బీసీల జనాభా 52 శాతం ఉందని తెలంగాణ వస్తే బడుగులకు అధికారం వస్తుందని ఆశించాం. కానీ ఈ తొమ్మిదన్నరేళ్లలో అలా ఏం జరగలేదు. రాష్ట్రంలో ఒక్క కల్వకుంట్ల కుటుంబంలో మాత్రమే వెలుగు వచ్చింది. వారికి మాత్రమే పదవులు వచ్చాయి. అధికారం ఇచ్చిన ప్రజల బతుకులు ఆగమయ్యాయి. రాజ్యాధికారంలో భాగం ఇస్తామని ఎస్సీలను మోసగించారు. బీసీల పట్ల బీఆర్ఎస్?కు చులకనభావం, చిన్నచూపు ఉంది.' అని ఈటల ధ్వజమెత్తారు. దేశానికి ఓబీసీ ప్రధానిని అందించిన ఘనత బీజేపీది అని ఈటల రాజేందర్ అన్నారు. గిరిజన బిడ్డను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీది అని తెలిపారు. కేంద్రంలో 70 శాతానికి పైగా అణగారిన వర్గాలకు చోటుదక్కిందని స్పష్టం చేశారు. తెలంగాణలో అధికారంలోకి రావాలని మోదీ చెప్పారని పేర్కొన్నారు. ఇప్పటికే 52 సీట్లలో 19 మంది బీసీలకు అవకాశం ఇచ్చారని.. చిన్న కులాలకు ప్రాతినిధ్యం కల్పించాలని మోదీ చెప్పారని ఈటల వెల్లడించారు. దేశంలో సుస్థిర పాలన అందించిన పార్టీ బీజేపీ మాత్రమేనని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

## సీఎం కేసీఆర్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే నవ్వొస్తోంది: పొంగులేటి

నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-అక్టోబర్28:

కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీఎం కేసీఆర్‌పై విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఖమ్మం, సంజీవరెడ్డి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని, సీఎం నిన్నటి సభలో ఆయన పక్కన కూర్చుంది ఎవరు? ఆయన ఏ పార్టీ ఎమ్మెల్యే అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక అర్హత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు లేదన్నారు. "డబ్బు అహంకారంతో అధికార మదంతో విర్రవీగే కేసీఆర్ మీరా ప్రజా స్వామ్యం గురించి మాట్లాడేది.. కేసీఆర్‌కు ఛాలెంజ్ చేస్తున్న.. తడిబట్టలతో ఏ గుడికి వస్తారో రండి.. నాకు ఏ పైరవీలు చేశారు... ఏ కాంట్రాక్టులు ఇచ్చారో చెప్పండి.. నేను కూడా తడి బట్టలతో అదే గుడికి వస్తా"నని పొంగులేటి సవాల్ చేశారు. పాలేరులో దళిత బంధు గురించి మాట్లాడుతున్నారని, హుజూరాబాద్‌లో గెలవటం కోసం ప్రకటించారని, అక్కడ ఏం జరిగిందో ప్రజలు చూశారన్నారు. ఓట్లు వేయకపోతే రెస్టు తీసుకుంటామని సీఎం అంటున్నారని.. ఇప్పుడు మటుకు చేసేది ఏముంది? కేవలం సోల్లు కబుర్లు చెబుతూ జనాన్ని మోసం చేయటమే కదా అని సెటైర్లు వేశారు.

## మునుగోడు కాంగ్రెస్‌లో ముసలం

### మునుగోడు టికెట్ రాకపోవడంతో చలమల అసంతృప్తి

### కార్యకర్తలతో చలమల కృష్ణారెడ్డి కీలక సమావేశం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్28:

**తెలంగాణలో ఎన్నికల వేళ ఆయా** పార్టీలు బరిలోకి దించే అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు రగులుతున్నాయి. దీంతో.. మునుగోడు కాంగ్రెస్ లో ముసలం మొదలైంది. తనకు మునుగోడు టికెట్ రాకపోవడంతో కార్యకర్తలతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు పీసీసీ కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి. భవిష్యత్తు కార్యాచరణపై కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో ముసలోల్లదే నడుస్తుందని, తనకు టికెట్ రాకుండా నల్గొండ పెద్దలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పాల్వాయి స్రవంతి అడ్డుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా.. 'కాంగ్రెస్ పార్టీ కి క్యాన్సర్ లాంటి వాళ్ళు కోమటి రెడ్డి బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి. నేను రేవంత్ రెడ్డి వర్గం కాబట్టి జిల్లా సీనియర్లు టికెట్ రాకుండా అడ్డుకున్నారు. టికెట్ సర్వే ఆధారంగా వస్తుంది అనుకున్న. కాంగ్రెస్ పార్టీ లో ఎదగాలంటే గాంధీ భవన్ లో ప్రెస్ మీట్ లు పెట్టాలి. ఢిల్లీ నాయకుల కాళ్ళు మొక్కాలి. నాయకులకు మొక్కులు చెల్లించాలి. 15 నెలల కింద కాంగ్రెస్ జెండా కింద పడేసి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ లో వుండి బిజెపి కి ఓట్లు వేయించింది కోమటిరెడ్డి వెంకటరెడ్డి. వెంకట్ రెడ్డి కుళ్ళు రాజకీయం వల్లనే నాకు టికెట్ రాలేదు. ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలిస్తే వెంకట్ రెడ్డి కూడా బీజేపీ పార్టీ లోకి వెళ్ళేవాడు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతో మంది నాయకులను రోడ్డు పై పడేసి వాళ్ళ రక్తం తాగుతున్నాడు. వాళ్ళ డబ్బుల తో దానధర్మాలు చేస్తున్నావ్. మీకు, మీ కుటుంబ సభ్యులకు రెండేసి టిక్కెట్లు కావాలి.. వేరే వాళ్ళు మీముందు ఎదగవద్దు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తల పై కేసులు పెట్టించిన చరిత్ర రాజగోపాల్ రెడ్డిది. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పెద్దలకు చెబుతున్న ఇప్పటికైనా మీ సీట్లను త్యాగం చేసి బీసీ నాయకులకు టిక్కెట్లు ఇవ్వండి. మొదటి జాబితాలో మొదటి పేరు వున్న నన్ను ఇప్పుడు పేరు లేకుండా చేశారు. సేవ్ మునుగోడు నినాదంతో ఈ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్తాను.' అని చలమల కృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.

# కరెంట్ సరఫరా చుట్టూ తిరుగుతున్న రాజకీయం



## పదవుల కోసం దిగజారిన తుమ్మల : మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,అక్టోబర్28)

పదవుల కోసం మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధమస్థాయికి దిగజారారని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. కేసీఆర్ గురించి తుమ్మల ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం బాధాకరమన్నారు. 2014లో మంత్రి పదవి ఇచ్చి ఉండకపోతే తుమ్మల ఇంటికే పరిమితమయ్యేవారని విమర్శించారు. ఖమ్మంలో బీఆర్ఎస్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్ మీడియాతో మాట్లాడారు. తుమ్మలపై ఆధారపడి కేసీఆర్ అధికారంలోకి వచ్చారా అని ప్రశ్నించారు. తానే కేసీఆర్‌కు మంత్రి పదవి ఇప్పించినట్లు ఆరోపిస్తున్నారని అది చాలా హాస్యాస్పదమన్నారు. కేసీఆర్, తుమ్మల నాగేశ్వర రావు ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చారని చెప్పారు. కేసీఆర్ వల్లే తుమ్మలకు మంత్రి పదవి వచ్చిందని తెలిపారు. గత ఎన్నికల్లో తుమ్మల ఓటమికి ఉపేందర్ రెడ్డికి డబ్బులు ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారని విమర్శించారు. తుమ్మలకు టికెట్ ఇచ్చి ఓటమి కోసం డబ్బులిస్తారా అని ప్రశ్నించారు. అంతకన్నా ఆయనకు టికెట్ ఇవ్వకపోతే సరిపోయేది కదా అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఎప్పుడూ జై తెలంగాణ అనలేదని విమర్శించారు. తెలంగాణ నినాదం చేసినవారిని జైలుపాలు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## పార్టీలో హాఫ్ టికెట్‌గాళ్లకు కూడా టిక్కెట్లు ఇచ్చారు

### పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి



(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్28)

జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, దివంగత పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. హాఫ్ టికెట్‌గాళ్లకు కూడా టికెట్లు ఇచ్చారంటూ ఫైర్ అయ్యారు. ప్రజలకు దండాలు పెట్టేవారికి కాకుండా నాయకులకు దండాలు పెట్టేవారికి మాత్రమే కాంగ్రెస్ పార్టీలో టికెట్లు ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉన్న ఏకైక స్థానం జూబ్లీహిల్స్ అని.. అలాంటి సీటును నియోజకవర్గంతో సంబంధంలేనివారిక ఇచ్చారణి ఫైరయ్యారు. తనకే టికెట్ ఇస్తానని మాణిక్‌రావ్ థాక్రే కూడా చెప్పారని, తీరా జాబితాలో తన పేరు లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. తాను చాలా రోజులుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నానని వెల్లడించారు. ఎస్సీ, బీసీ, సెటిలర్స్ ఓట్లు అత్యధికంగా ఉన్న జూబ్లీహిల్స్‌లో కేవలం ఒక కమ్యూనిటీ కోసం టికెట్ ఇవ్వడం దారణమన్నారు. ఒకే ఇంట్లో రెండు టికెట్స్ ఇవ్వమనే వాదన నిజమైతే.. దానికి విరుద్ధంగా ఎంతో మందికి ఇచ్చారని విమర్శించారు. హైదరాబాద్‌లో పీజేఆర్ లాంటి నాయకుడి కుటుంబానికి టికెట్ ఇస్తే తప్పేందని ప్రశ్నించారు. తాను కచ్చితంగా జూబ్లీహిల్స్ నుంచి పోటీచేస్తానని స్పష్టం చేశారు.

## రూ. 20 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తాం

### ముకేశ్ అంబినికి బెదిరింపులు



(నేటి ఫోకస్ న్యూస్-ముంబై,అక్టోబర్28)

రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీని చంపేస్తామని బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ-మెయిల్ ద్వారా ఓ వ్యక్తి బెదిరించాడు. తమకు 20 కోట్లు ఇవ్వకుంటే, చంపేస్తామని ఆ మెయిల్‌లో హెచ్చరించారు. తమ వద్ద బెస్ట్ షూటర్స్ కూడా ఉన్నట్లు ఆ మెయిల్‌లో తెలిపారు. షాదాబాద్ ఖాన్ పేరుతో ఉన్న మెయిల్ నుంచి అక్టోబర్ 27వ తేదీన బెదిరింపు వచ్చింది. ఆంటిలియాలోని అంబానీ నివాసానికి చెందిన సెక్యూర్టీ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఫిర్యాదు నమోదు చేశారు. ముంబైలోని గామ్‌దేవి పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. ఐపీసీ 387, 502(2) సెక్షన్ల కింద కేసును బుక్ చేశారు.

## కరెంట్ సరఫరా చుట్టూ తిరుగుతున్న రాజకీయం

- రేవంత్ అన్న మాటలను క్యాష్ చేసుకుంటున్న బిఆర్ఎస్
- రైతులకు 24 సరఫరా అసలైన బిఆంస్ అస్త్రం
- కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలను తెరపైకి తెస్తున్న బిఆర్ఎస్ నేతలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్28)



దేశాన్ని దాదాపు 60 ఏండ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ఏనాడుకూడా.. దేశం మొత్తం కాదు.. ఏ రాష్ట్రంలోకూడా 24 గంటల కరెంటు ఇచ్చిన సందర్భం లేదు. ఎక్కడ కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చినా.. అక్కడ కరెంటు వ్యవస్థలను కుప్పకూల్చి.. ప్రజలకు విద్యుత్తు కష్టాలు, బాధలను రుచి చూపించిగానీ వదలని ఏలినాటి శని కాంగ్రెస్ పార్టీ. కేవలం విద్యుత్తుపైనే ఆధార పడిన రైతా ంగానికి చుక్కలు చూపించి.. పంటలను ఎండ బెట్టి.. రైతులను అప్పులపాల్జేసి.. వారు బలవన్మర ణానికి గురైతేగానీ.. అధికారంలో ఉండే కాంగ్రెస్ పార్టీ నేతల మనస్సులు చల్లారవు. ఇచ్చే రెండు, 3 గంటల విద్యుత్తు అయినా.. రాత్రనక పగల నకా ఇచ్చి రైతుల ప్రాణాలను విషపురుగులు, పాములు, తేలు కాట్లకు బలి ఇచ్చేలా పరిస్థితులను సృష్టించేదే కాంగ్రెస్ పార్టీ. ఇందుకు ఉదాహరణలు కోకొల్లలు. పైగా విద్యుత్తుపై కాంగ్రెస్ నాయకులకు ఎవరికీ సరైన అవగాహన లేదు. ఎవరికి ఎన్ని గంటలు అవసరం.. దానిని ఎలా ఉత్పత్తి చేయాలి.. ఎలా సరఫరా చేయాలి.. వ్యవస్థలను ఎలా బలోపేతం చేయాలనే ఆలోచనలే వారికి రావు. సమైక్య రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చినప్పుడు ఏడుగంటల పాటు విద్యుత్తును వ్యవసాయానికి అందిస్తామని నమ్మకంగా చెప్పారు. కానీ అప్పటి కాంగ్రెస్ 10 సంవత్సరాల పరిపాలనలో.. ఏనాడుకూడా 7 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తును అందించిందీ లేదు. ఐదు గంటలు విద్యుత్తు ఇస్తే అదే మహా ప్రసాదం అనే పరిస్థితి నెలకొంది. ఆ ఐదు గంటలుకూడా మూణ్నాలుగు విడతలుగా.. అది కూడా అర్ధరాత్రి ఇచ్చే సంస్కృతికి బీజం వేసింది కాంగ్రెస్ పార్టే. కరెంటు సరిగ్గా ఇవ్వక.. ఇచ్చినా లోవోల్టేజీతో మోటర్లు కాలిపోయేవి..ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోయేవి. విద్యుత్తు శాఖ దగ్గర సరిపోయినంత సిబ్బందికానీ.. ట్రాన్స్‌ఫార్మర్లుగానీ ఉండేవి కాదు. దీనితో రైతులే చందాలేసుకుని వాహనాల్లో కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకుని.. ఎమ్మెల్యేతోగానీ, మంత్రితోగానీ సిఫార్సు చేయించి.. ఆమ్యా మ్యాలిస్తేనే ట్రాన్స్‌ఫార్మర్ మూణ్నాలుగు రోజుల తరువాత తిరిగి వచ్చేది. ఈలోపు పంటలన్నీ ఎండిపోయేవి. ఇక రాత్రిపూట వచ్చే విడతల కరెంటు కోసం.. రైతులు పొలాల దగ్గర, చేలల్ల నిద్రించేవారు. దీనితో పాములు, తేళ్లు, విషపు రుగుల కాట్లకు గురై చనిపోయిన రైతులు వందల సంఖ్యలో ఉన్నారు. విద్యుత్తు శాఖ అధికారుల దిగ్బంధనం, సబ్ స్టేషన్ల ముట్టడి, ప్రజాప్రతినిధుల అడ్డగింపు, నిలదీతలు.. పోలీసు కేసులు, స్టేషన్లలో రైతన్నల అరెస్టులు షరా మామూలుగానే ఉండేవి. విద్యుత్తు కోతలతో ఎండిపోయిన పంటలను అసెంబ్లీలో ప్రదర్శించడం ఆనవాయితీగా మార్చిం ది కాంగ్రెస్ పార్టీయే. మొన్నటికి మొన్న మన పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ఎన్నికలు జరిగితే ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొదట్లో ఏడు గంటలన్నారు. కానీ ఆఖరికి ఐదు గంటలు కచ్చితంగా.. నిరంతరాయంగా ఇస్తామంటూ సీఎంతో పాటు విద్యుత్ శాఖ మంత్రి కేజే జార్జ్ ప్రకటన చేశారు. షరా మామూలుగానే కాంగ్రెస్ పార్టీ నరన రాన జీర్ణించుకున్న.. కరెంట్‌ను కటకట చేయ డంలో సఫలం అయ్యింది అక్కడి ప్రభుత్వం. ఇప్పుడు కర్ణాటకలో ఎక్కడ చూసినా.. రైతాంగం ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నాలు చేస్తున్నారు. విద్యుత్తు శాఖ అధికారులను నిలదీస్తున్నారు.. నిర్బంధిస్తున్నారు. సబ్ స్టేషన్లను దిగ్బంధిస్తున్నారు. కనీసం ఐదు గంటలుకూడా ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎందుకు ఎన్నుకున్నాంరా భగవం తుడా అంటూ.. తమను తామే నిందించు కుంటు న్నారు. ఇక మన రేవంత్‌రెడ్డి.. కాదు కాదు.. రేటెంత రెడ్డి అన్న మాటలు చూస్తే.. అసలు వీళ్లకు కరెంటుపై అవగాహన ఉందా.. వ్యవసాయం గురించి తెలుసా.. అనే అనుమానాలు రాకమానవు. రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా మూడు గంటల విద్యుత్తు ఇస్తే.. మళ్ళీ మనం ఎక్కడికి పోతామనేది ప్రజలు గుర్తించుకోవాలి. ఏడు గంటలని చెప్పి.. ఐదు గంటలుకూడా సరిగ్గా ఇవ్వలేని కాంగ్రెస్ పాలనను చవిచూసి.. చావుతప్పి కన్నులొట్టపోయిన తెలంగాణ రైతాంగం.. ఇప్పుడు మూడు గంటలు చాలంటున్న కాంగ్రెస్ నేతలను గెలిపిస్తే.. ఎలాంటి ప్రమాదాన్ని కొని తెచ్చు కున్నట్టో అర్థం చేసుకోవాలి. పాముకు పాలు పోసి పెంచితే.. కాటు వేయక మానుతుందా.. తప్ప కుండా కాటు వేస్తుంది. అలాగే మూడు గంటల విద్యుత్తు మాత్రమే అందిస్తే.. ఇప్పుడిప్పుడే దిద్దు కుంటున్న తెలంగాణ సమాజంలో.. నిప్పులు పోసినట్టే. మళ్ళీ కరెంటు కోతలు తప్పవు. పంటలు ఎండిపోవటం ఖాయం. మోటర్లు కాలడం.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలడం చూడాల్సిందే. విద్యుత్తు కోతలు, పరిశ్రమలకు వాతలు.. గృహ, వినియో గదారులు నిద్రలేని రాత్రులు.. వాణిజ్య వినియో గదారులు ఈగలు తోలుకుంటూ బతకాల్సిన దుస్థితి రాకమానదు. ఒక రైతుకు కనీసం ఎంత విద్యుత్తు అవసరం అనేదే సరిగ్గా తెలియని నేత లకు పాలనా పగ్గాలు అప్పగిస్తే.. రాష్ట్రం మొత్తం విద్యుత్తు అవసరాలను ఎలా తీర్చుతారు? తెలం గాణ రైతాంగం ముందుగానే గ్రహించి జాగ్రత్త పడాలి. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఆగం కావడం ఖాయమనేది ఆలోచించి.. రైతాంగం ఆగం కాకుండా.. ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక మూడు గంటల కరెంటు కావాలా.. 24 గంటల నిరంతరాయ పూర్తి ఉచిత విద్యుత్తు కావాలా అనేది రైతాంగమే నిర్ణయించుకోవాలి.

## కాంగ్రెస్‌లో చిచ్చురేపుతున్న రెండో జాబితా..

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్28)



కాంగ్రెస్ పార్టీలో రెండో జాబితా చిచ్చురేపుతున్నది. ఇన్నాళ్లు పార్టీ కోసం పనిచేసిన తమను కాదని మరొకరికి టికెట్లు కేటా యించడంతో ఆశావహులు తీవ్ర అసంతృప్తితో ఊగిపోతున్నారు. పార్టీ అధినాయకత్వంతో తాడో పేడో తేల్చుకుంటామంటూ ప్రకటిస్తున్నారు. తమ అనుచరులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల లేదా నారాయణపేటల్లో సీటు ఆశించిన ఎర్ర శేఖర్.. తనకు పోటీచేసేందుకు అవకాశం కల్పించకపోవడం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మరికాసేపట్లో తన అనుచరుగణంతో సమావేశం కానున్నారు. వనపర్తిలో చిన్నారెడ్డికి టికెట్ రావడంతో మేఘారెడ్డి ఆగ్రహంతో ఉన్నారు. దేవరకద్ర టికెట్ ఆశించిన ప్రదీప్ కుమార్ గౌడ్‌కు భంగపాటు తప్పలేదు. అక్కడ మదన్‌రెడ్డికి పార్టీ టికెట్ ఇచ్చింది. కామారెడ్డి కాంగ్రెస్‌లో అసంతృప్తి నెలకొన్నది. ఆ పార్టీ సీనియర్ నేత సుభాష్ రెడ్డి టికెట్ ఆశించి భంగపడ్డారు. ఆయనను కాదని మదన్ మోహన్ రావుకు అధిష్ఠానం సీటు కేటా యించడంతో ఆయన ఆగ్రహంతో ఉన్నారు. ఇన్నాళ్లు నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేసినప్పటికీ తనను గుర్తించలేదంటూ ఊగిపోతున్నారు.

## ఓటు ఎంతో విలువైందో ఆ సమయంలోనే తెలుస్తది

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్28)

ఓటు ఎంత విలువైందో తెలిపే సినిమా డైలాగ్ ఇది. సినిమా డైలాగే కదా! అని మీరు తేలిగ్గా తీసిపారేయొచ్చు. కానీ ఓటమి అంచులదాకా వెళ్లి బయటపడ్డ నేతలను అడిగితే తెలుస్తుంది.. ఆ డైలాగ్ విలువ.. ఓటు విలువా. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమే. ఒక్క ఓటే గెలుపోటములను నిర్ణయించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి తెలంగాణ వరకు గత నాలుగు అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే ఇదే విషయం అవగతం అవుతున్నది. 2 వేలలోపు ఓట్ల మెజారిటీతో అనేకమంది గెలుపొందారు. 2004లో నలుగురు, 2009లో 13 మంది, 2014లో ముగ్గురు, 2018లో ఆరుగురు స్వల్ప తేడాతో ఓటమిని తప్పించుకున్నారు. తన సమీప ప్రత్యర్థిపై 78 ఓట్ల ఆధిక్యంతో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపొందారు. ఈ రెండు దశాబ్దాల రికార్డులను పరిశీలిస్తే ఇదే అత్యల్ప మెజారిటీ కావడం గమనార్హం. పోలింగ్ బూత్‌కు ఒకటి రెండు ఓట్ల తేడా వచ్చినా ఫలితం తారుమారు అవుతుంది. ఎన్నికల్లో పోల్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమై నదని చెప్పడానికి ఇదే నిదర్శనం. ఓటు విలువ తెలుసు కాబట్టే ఈసీతోపాటు అన్ని పార్టీలూ ఓటర్లను పోలింగ్ బూత్‌కు రప్పించి పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాయి.

## కెసిఆర్ పాలనలో పూర్తిగా మారిన నాగార్జునసాగర్ రూపురేఖలు..

- జానారెడ్డికి దీటుగా మారిన బిఆర్ఎస్
- ఈసారి ఎన్నికల్లో ఆసక్తికర పోరు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,అక్టోబర్28)

నాగార్జునసాగర్ నియోజకవర్గం 2009కు ముందు చలకుర్తి పేరుతో ఉండేది. 1983 నుంచి ఇప్పటివరకు నలభై ఏండ్లలో ముప్పై ఏండ్ల పాటు జానారెడ్డి ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో అనేక శాఖలకు మంత్రిగా పని చేశారు. కానీ, ఏనాడూ ఆయన నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదు. దీంతో జానారెడ్డి హయాంలో సాగర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదు. 1983లో మంత్రి కాగానే ఆయన నియోజకవర్గాన్ని వదిలి హైదరాబాద్‌కు మకాం మార్చారు. అప్పటినుంచి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారు. నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏ పని కావాలన్నా లోకల్ లీడర్లను పట్టుకొని ఓ కారు కిరాయికి మాటాడుకొని హైదరాబాద్‌లోని జానారెడ్డి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీంతో క్రమంగా జానారెడ్డిపై సాగర్ ప్రజల్లో వ్యతిరేకత పెరిగింది. దీంతో 2018 ఎన్నికల్లో జానారెడ్డిపై బీఆర్ఎస్ అభ్యర్థి నోముల నర్సింహ్మయ్యను గెలిపించారు. ఆయన మరణించడంతో 2021లో ఉపఎన్నిక వచ్చింది. ఆ ఎన్నికలో జానారెడ్డిపై నర్సింహ్మయ్య కుమారుడు నోముల భగత్ బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెట్టింది. నాలుగు దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించింది. తిరుమలగిరి సాగర్‌ను మండలం చేసింది. హాలియా, నందికొండను మున్సిపాలిటీలుగా మార్చి రూ.70 కోట్లతో మౌలిక సదుపాయాలను కల్పించింది. జానారెడ్డి హయాంలో గాలి కొదిలేసిన హాలియాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, నిడమనూరులో కోర్టు ఏర్పాటు, పెద్దవూర మండలంలో వరదకాల్వ నిర్మాణం, తిరుమలగిరి సాగర్ మండలంలో డీ, 8, 9 కెనాల్స్ పరిధిలో ఉన్న 7 వేల ఎకరాలకు లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందించడం వంటి అనేక సమస్యలను పరిష్కరించింది. తిరుమలగిరి సాగర్ మండలంలో 24, 886 ఎకరాలకు సాగునీరు అందించేందుకు వీలుగా నెల్లికల్లు లిఫ్ట్ ఏర్పాటుకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. రూ.692 కోట్లతో లిఫ్ట్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గత 50 ఏండ్లుగా ఎన్ఎస్‌పీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వారి ఇండ్లను 58, 59 జీఓ కింద క్రమబద్ధీకరించింది. సాగర్‌లో రూ.18 కోట్లతో 100 పడకల దవాఖాన నిర్మాణం, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది కేసీఆర్ ప్రభుత్వం. హాలియాలో రూ.3 కోట్లతో 50 పడకల దవాఖాన నిర్మించింది. నాగార్జున సాగర్ ప్రజలు ఏండ్లుగా అనుభవిస్తున్న సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించింది. రూ.108 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇస్తున్నది. రూ.40 కోట్లతో మిషన్ కాకతీయ కింద 230 చెరువులు, కుంటలను బాగుచేయడంతో జలకళ వచ్చింది. భూగర్భ జలాలు పెరిగాయి. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇస్తే బీఆర్ఎస్ కండువా కప్పుకుంటానని జానారెడ్డి నిండు అసెంబ్లీలో కేసీఆర్ ప్రభుత్వానికి సవాల్ విసిరి మడమతిప్పారు. రాష్ట్రమంతా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు ఇవ్వడమే కాదు సాగర్ నియోజకవర్గంలోనూ విద్యుత్తు వ్యవస్థను దారిలో పెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. రూ.470 కోట్లలో 10 కొత్త విద్యుత్తు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ వ్యవస్థను మెరుగుపరిచింది. దీంతో లోఓల్టేజీ సమస్య పరిష్కారమయ్యింది. 20 ఏండ్లుగా అసంపూర్తిగా ఉన్న ఏఎంఆర్‌పీ లోలెవల్ కెనాల్(వరదకాల్వ)ను పూర్తిచేసి 30 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. రూ.72 కోట్లతో గొప్పగా బుద్ధవనాన్ని నిర్మించడంతో పర్యాటకంగానూ సాగర్ అభివృద్ధి చెందింది. ఈ ఎన్నికల్లో సాగర్‌లో ఇద్దరు యువ నేతల మధ్య పోటీ నెలకొన్నది. బీఆర్ఎస్ నుంచి మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ తరఫున జానారెడ్డి తన కుమారుడు జయవీర్‌రెడ్డిని పోటీ చేయిస్తున్నారు.

## 55 ఏళ్లపాటు కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే ఏం చేసింది

- ఏపిలో కుప్పకూలింగి.. ఇక మిగిలింది తెలంగాణలోనే
- మిట్‌ది ప్రెస్‌లో మంత్రి కెటిఆర్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, అక్టోబర్28)



ఏపీలో కాంగ్రెస్ కుప్పకూలిందని, తెలంగాణలోనైనా 4 సీట్లు వస్తాయని ఆ పార్టీ ఆరాటమని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ప్రజలు 55 ఏండ్లపాటు అవకాశం ఇచ్చారని చెప్పారు. కేంద్రంలో బీజేపీకి ప్రజలు పదేండ్లు అవ కాశం ఇచ్చారని చెప్పారు. ఇరు పార్టీలకు ఏండ్ల తరబడి అవకాశం ఇచ్చినా అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధి ఆధారంగా తాము ఓట్లు అడుగుతున్నామని చెప్పారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానమిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కర్ణాటకను మోడల్‌గా చూపిస్తున్నారని, అక్కడ 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదన్నారు. కన్నడ రైతులు ఇక్కడికి వచ్చి ఆందోళన చేస్తున్నారని చెప్పారు. కర్ణాటకకు వెళ్లి రైతుల పరిస్థితిపై ఆ రా తీద్దాం సిద్ధమా అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. గత ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లలో డిపాజిట్లు కోల్పోయిందని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికల్లో కూడా 110 స్థానాల్లో ఆ పార్టీకి డిపాజిట్లు రావని స్పష్టం చేశారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు డిమాండ్ ఎప్పటినుంచో ఉందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీ జనగణన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. తాము ప్రజలను నమ్ముకున్నామని.. పోల్ మేనేజ్‌మెంట్లను కాదన్నారు. ప్రజా రవాణాకు ప్రాధాన్యమిస్తున్నారు. హైదరాబాద్ మెట్రోను పూర్తి చేసిందే తామని చెప్పారు. మైనార్టీల సంక్షేమానికి అధిక కేటాయింపులు చేశామన్నారు. మైనార్టీల కోసం ఏటా రూ.వెయ్యి కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. భవిష్యత్ తరాన్ని పటిష్టం చేయాలనేది బీఆర్ఎస్ తాపత్రయమని చెప్పారు. కేంద్రానికి రూపాయి కడితే 46 పైసలు చెల్లిస్తున్నారని విమర్శించారు. మిగతా నిధులు వివిధ రాష్ట్రాల్లో రోడ్లకు వెచ్చిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇచ్చింది గుండు సున్నా అని, తీసుకున్నది ఎక్కువని చెప్పారు. తాము ప్రజలకు ప్రగతి నివేదికలు సమర్పిస్తున్నామని చెప్పారు.

నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం, 29 అక్టోబర్, 2023

# ఘనంగా అర్జున్ కూతురి ఎంగేజ్‌మెంట్..








**ప్రస్తుతం ఇండస్ట్రీలో** పెళ్లి భాజాలు మోగుతున్నాయి. త్వరలో వరుణ్-లావణ్య త్రిపాఠీలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కానుండగా.. తాజాగా మరో సినీ సెలబ్రెటీ జంట పెళ్లి బంధంతో ఒక్కటి కానుంది. యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా పెద్ద కూతురు ఐశ్వర్య.. తమిళ నటుడు తంబీ రామయ్య కొడుకు, ఉమాపతి రామయ్యతో ఘనంగా ఎంగేజ్‌మెంట్ జరుపుకుంది. గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్న ఈ జంట అక్టోబర్ 27న చెన్నైలో అంగరంగ వైభవంగా నిశ్చితార్థపు వేడుక జరుపుకున్నారు. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులతో పాటు అత్యంత సన్నిహితులు హాజరయ్యారు. ప్రస్తుతం వీరి ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అర్జున్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ రియాలిటీ షోలో ఉమాపతి పాల్గొనడంతో ఇరు కుటుంబాల మధ్య పరిచయం ఏర్పడిందట. ఈ క్రమంలో ఉమాపతి, ఐశ్వర్య మధ్య ప్రేమ చిగురించింది. ఇక ఇదే విషయాన్ని ఇంట్లో చెప్పడంతో వాళ్లు కూడా అంగీకరించారు. తంబీ రామయ్య తమిళంలో పేరున్న నటుడు. వందలాది సినిమాల్లో.. పెద్ద పెద్ద స్టార్ హీరోలతో నటించాడు. ఇక ఉమాపతి రామయ్య కూడా తమిళంలో నటుడిగా కొనసాగుతున్నాడు. హీరోగా ఉమాపతి రామయ్య నాలుగు సినిమలు చేశాడు. ఇక ఐశ్వర్య సర్జా మనకు సుపరిచితమే. ఆ మధ్య విశ్వక్ సేన్‌తో అర్జున్ ప్లాన్ చేసిన సినిమాలో హీరోయిన్‌గా ఐశ్వర్యనే నటించింది. వీళ్లకు సంబంధించిన కొన్ని సీన్ల షూటింగ్ కూడా పూర్తయింది. అయితే విశ్వక్‌కు, అర్జున్‌కు మధ్య విభేదాలు రావడంతో అర్ధాంతరంగా షూటింగ్ ఆగిపోయింది. విశాల్ హీరోగా నటించిన పట్టత్తు యానై సినిమాతో ఐశ్వర్య సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ధీరుడు పేరుతో ఈ సినిమ డబ్ అయింది. ఆ తర్వాత 5ఏళ్లు గ్యాప్ తీసుకుని అర్జున్ దర్శకత్వం వహించిన ప్రేమ బరహ సినిమాలో నటించింది.

## ఇండియన్-2 నుంచి
# అప్‌డేట్ వచ్చేసింది

**27 ఏడేళ్ల తర్వాత** సేనాపతిగా సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు కమల్‌హాసన్. ఆయన హీరోగా అగ్ర దర్శకుడు శంకర్ దర్శకత్వం వహించిన 'ఇండియన్ (భారతీయుడు-ఎనిటతిజీని -2) అప్పట్లో ఎంతగా విజయం సాధించిందో తెలిసిందే! ఆ చిత్రానికి కొనసాగింపుగా ఇండియన్-2 వస్తోంది. 'భారతీయుడు' చిత్రంలో సేనాపతిగా కమల్ ఎంతటి పవర్‌ఫుల్ రోల్ చేశారో.. ఇప్పుడు అంతకుమించి ఆ పాత్రను తీర్చిదిద్దుతున్నారు శంకర్. అయితే సినిమా ప్రకటించి ఐదేళ్లు దాటింది. పలు కారణాల చేత షూటింగ్ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఏడాది కాలంగా శంకర్ పూర్తిగా ఈ చిత్రం మీదే దృష్టి పెట్టారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లోని లోలా వీఎఫ్ఎక్స్ కంపెనీలో ఈ చిత్రానికి గ్రాఫిక్స్ వర్క్ చేయిస్తున్నారు. తాజాగా ఈ సినిమా లేటెస్ట్ అప్‌డేట్‌కు సంబంధించి శంకర్ ఓ పోస్ట్ పెట్టారు. ఆదివారం ఈ సినిమాకు సంబంధించి పెద్ద అప్‌డేట్ రాబోతుంది అని ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే ఆ అప్‌డేట్ ఏంటా? అని అభిమానులు ఆతురతగా ఎదురుచూస్తున్నారు. గ్లింప్స్, టీజర్ లాంటిది ఏమైనా ప్లాన చేశారా అని నెట్టింట బ్రౌజ్ చేయడం మొదలుపెట్టారు. మరి ఆ సస్పెన్స్ ఏంటో తెలియాలంటే ఆదివారం ఉదయం 11 గంటల వరకూ వేచి చూడాల్సిందే..!





# గుంటూరు కారంలో బోలోడు విశేషాలు..

**మహేశ్ బాబు 'గుంటూరు కారం'** చిత్రం ప్రారంభమైనప్పటి నుంచీ ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. హీరోయిన్ పూజాహెగ్డే బయటకు వెళ్లిపోయింది. తర్వాత తమన్ అవుట్ అన్నారు. కానీ తమన్ దానిపై క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమాకు ఆయన పని చేస్తున్నాడు. మూడో వ్యక్తి కెమెరామెన్ పి.ఎస్ .వినోద్ 50 శాతం చిత్రీకరణ పూర్తయ్యాక ఈ ప్రాజెక్ట్ వదిలి బయటకు వెళ్లారు. ప్రస్తుతం ఆ స్థానంలో మనోజ్ పరమహంస పనిచేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'గుంటూరు కారం' చిత్రం అవకాశం ఎలా వచ్చిందో తెలిపారు. "ఇన్నేళ్ల జర్నీల్లో అందరు హీరోలతో కలిసి చేస్తున్నావ్. మహేశ్ బాబు సినిమాకు ఎందుకు పనిచేయట్లేదు' అని సన్నిహితులు అడిగేవారు. అయితే ఈ చిత్రం నేను చేయడంతో వారందరికీ జవాబు దొరికినట్టే. కెమెరా గురించి అన్ని విషయాలు తెలిసిన వ్యక్తితో పనిచేయడం ఆనందంగా ఉంది. మహేశ్ బాబుతో పనిచేయడం సవాలే. 'గుంటూరు కారం' నుంచి పి.ఎస్. వినోద్ వైదొలగడానికి కారణమేంటో నాకు తెలీదు. నిఖిల్ హీరోగా నా మిత్రుడు భరత్ కృష్ణమాచారి 'స్వయంభూ' సినిమా తెరకెక్కిస్తున్నారు. 'లియో' తర్వాత నేను పనిచేయాల్సిన సినిమా కూడా అదే. నాకు మంచి మిత్రుడు అయిన తమన ఓ రోజు ఫోన చేసి 'గుంటూరు కారం' సినిమాకి పనిచేయాలన్నారు.



# శ్రీలీల లిప్‌లాక్ ఏంటో తెలుసా?





**శ్రీలీల ఇప్పుడు ఈ పేరు** సౌత్ ఇండియా అంతటా మారుమ్రోగుతున్నది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు ఈ పేరు తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఇండస్ట్రీకి వచ్చిన అతి కొద్ది సమయంలోనే టాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్ స్టేటస్ దక్కించుకుని తిరుగులేని అధిపత్యాన్ని చెలాయిస్తున్నది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా డజను సినిమాలను లైన్లో పెట్టింది. స్టార్ హీరోలు సైతం తన కాల్షీట్ల కోసం వేచి చూసేలా చేస్తు భారీ పారితోషకంతో వరుస ఆఫర్లతో దూసుకెళుతున్నది. శ్రీలీల సినిమాలో ఉంది అంటే దానికి ప్రేక్షకులను క్యూ కట్టేలా చేస్తున్నది. ఈ అమ్మడు దెబ్బకు అప్పడివరకు ఫుల్ బీజీగా ఉన్న పూజా హెగ్డే, రష్మిక మందన్న, రాశి ఖన్నాలు వేరే ఇండస్ట్రీల వైపు మళ్లేలా చేసిందంటే శ్రీలీల రేంజ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అమెరికాలో పుట్టి పెరిగిన ఈ పదహారణాల అచ్చ తెలుగమ్మాయి తల్లితో కలిసి బెంగళూరులో నివాసం ఉంటూ తన 16వ ఏటనే సినిమాలోకి అడుగుపెట్టింది. కన్నడలో రెండు సినిమాలు చేసి తెలుగులో సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్‌కు జోడీగా ప్రముఖ దర్శకుడు రాఘవేంద్ర రావు పర్యవేక్షణలో పెళ్లిసందడి చిత్రంతో 2019 లో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయింది. ఆ తర్వాత 2021లో మాస్ మహారాజ రవి తేజకు జతగా చేసిన ధమాకా బ్లాక్‌బస్టర్ కావడంతో ఇక ఈ ముద్దుగుమ్మకు వెను తిరిగి చూడాల్సిన అవసకరం లేకుండా పోయింది. వరుసబెట్టి బాలకృష్ణ, పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, రామ్, నితిన, వైష్ణవ్ తేజ్ వంటి స్టార్ హీరోల సినిమాలలో నటించేసి, మరో అరడజను సినిమాలను లైన్లో పెట్టింది. ఇందులో రామ్‌తో చేసిన స్కంద, బాలకృష్ణతో చేసిన భగవంత్ కేసరి విడుదల కాగా మరో నాలుగు సినిమాలు నెలకోటి చోప్పున థియేటర్లలోకి రానున్నాయి. అయితే ఇప్పటివరకు తన నటన, డ్యాన్సులతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తున్న ఈ బామ్మ ఆదికేశవ సినిమాలోని లీలమ్మో సాంగ్ రిలీజ్ కార్యక్రమంలో పాల్గొనగా అక్కడ ఓ రిపోర్టర్ తెలుగులో లిప్‌లాక్ చేయాల్సి వస్తే ఏ హీరోతో చేస్తారని అడగ్గా నేను ఎప్పటికీ సినిమాల్లో లిప్‌లాక్, ఇంటిమేట్ సీన్లు చేయనని చేస్తే నా భర్తతోనే చేస్తానంటూ ఖరాకండీగా చెప్పింది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతున్నది. అయితే ఈ స్టేట్మెంట్‌పై పలువురు నెటిజన్స్ స్పందిస్తూ 2019లో కన్నడలో విడుదలైన కిస్ (తెలుగులో లవ్ యూ ఇడియట్) అనే సినిమాలో ఆ చిత్ర హీరో విరాట్‌తో శ్రీలీల లిప్‌లాక్ చేసిందని, అప్పుడే ఈ ముద్దు సీన్లలో నటించి ఇప్పుడు ఇలా మాట్లాడడం ఎందుకంటున్నారు. అయితే ఈ క్రమంలోశ్రీలీల ఓ సినిమాలో ముద్దు సన్నివేశంలో చేసిన విషయం చాలా మందికి తెలియదంటూ ఓ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది.